# విలువ

పి.వి.శేషారత్నం.




**"మాస్టారూ!"**

**ఆటో దిగి బస్టాండు లోపలికి అడుగుపెట్టబోతున్న నేను వెనక్కి తిరిగాను ఆశ్చర్యంతో.**

ఈ మహానగరంలో నన్నింత ఆప్యాయంగా పిలిచేదెవరా అని -

నల్లపాంటుమీద తెల్ల చిన్న గళ్ల షర్టు వేసుకున్న యువకుడు దాదాపు పరిగెత్తుతున్నట్టుగా రొప్పుకుంటూ వస్తున్నాడు.

ఈమధ్య కాటరాక్ట్ మూలాన మనుషుల్ని సరిగా గుర్తుపట్టలేకపోతున్నాను. మసకగా కనిపిస్తుంది. అయినా ఆ యువకుని వంక తేరిపార చూశాను దగ్గరగా వచ్చాక.

ఊహుఁ, పరిచితమైన ముఖం కాదు.

"ఎవరు బాబూ?"

"ఇదిగో, మాస్టారూ మీ పర్సు! ఆటో ఎక్కుతున్నప్పుడు కాగితాలు తీస్తుండగా జారిపోయినట్టుంది. నేను చాలా దూరంలో ఉన్నాను. అదృష్టవశాత్తు రోడ్డుమీద ఎవరూ లేరు కనుక నా కంటపడింది. మీ ఆటో మలుపు తిరిగిపోయింది అప్పటికే!"

"అయ్యో, నాయనా! అంతదూరం నుంచి పరుగెత్తుకుంటూ వచ్చావా?" పర్సు అందుకున్నాను వణికే చేతుల్తో.

"లేదులెండి, సైకిల్ అక్కడ స్టాండులో పెట్టి వస్తున్నాను. మీరు ..... మీరు సుందరం మాస్టారే కదూ!" అతని కంఠంలో అపరిమిత ఆనందం.

పర్సును పదిలంగా గుండెలకి హత్తుకుంటున్న నేను ఉలిక్కిపడ్డాను. ఈ పర్సు పోతే, ఎంత గొడవయ్యేది ఇంట్లో! అసలే కోడలికి నేను వాళ్లింట్లో ఉండటం ఇష్టం లేదు. కొడుకు శ్రీనివాస్ త్రిశంకు స్వర్గంలో ఉన్నట్టు ఎటూ చెప్పలేడు. నా భార్య మాలక్ష్మి పోయాక ఆ ఇంట్లో మంచి చెడ్డలు కనుక్కునే వాళ్లే కరువయ్యారు.

విలువలు మారిపోతున్నాయి.

నా చిన్నకూతురు శ్యామలను ఓ ఇంటిదానిని చేస్తే, నేను ఏ ఓల్డేజ్ హోమ్‌లోనైనా చేరిపోదామనుకుంటున్నాను.

మా శ్రీనివాసు రోజూ గొణుగుతున్నాడు -

"హైదరాబాద్‌లో శ్యామలకు సంబంధముందని చెప్పాను కదా! అడ్రసు కూడా ఇచ్చాను. ఒక్కడివీ ఎన్నింటికని ధావను! నీ పెన్షన్ విషయమూ కనుక్కోవచ్చు, శ్యామల సంబంధం గురించీ వాకబు చేయచ్చు. ఓసారి వెళ్లిరాకూడదూ? నాకా సెలవు దొరకడంలేదు!"

ఈమధ్యనే - నా కన్ను సరిగా కనిపించక వాకిట్లో మెట్టు దిగుతూ పడిపోయి వారం రోజులవరకూ ఆ కాలి బెణుకు తగ్గలేదు. అప్పట్నుంచి ఎక్కడికైనా వెళ్లాలన్నా భయంగా ఉంది. ఏదో సాయంకాలాలు రామాలయం వరకూ మాత్రం వెళ్తొస్తున్నానంతే!

ఊరి ప్రయాణం అంటే ... అందులో బస్సులో అంటే కాస్త బెంగగా ఉంది.

"సుబ్రహ్మణ్యంగారు కూడా ఏదో పనిమీద హైదరాబాదు వెళ్తున్నారు. నీకంతవరకూ తోడుంటారులే!"

ఆ మాటలకి మాత్రం కాస్త ధైర్యం వచ్చింది. ఆయనా నాలాగే ఈమధ్యనే రిటైరైనా బాగా సంపాదించాడు కనుక ఇంట్లో బాగానే ఉంది ఆయనకు. మా పక్కవీథిలో ఉంటున్న సుబ్రహ్మణ్యంగారు, నేను రామాలయం దగ్గర కాసేపు పిచ్చాపాటీ కాలక్షేపం చేస్తూంటాం - మాలాగా అక్కడ చేరిన మరో నలుగురు వయసుమళ్లిన వాళ్లతో.

హైదరాబాదులో దిగగానే సుబ్రహ్మణ్యంగారు ఆయన పనిమీద వెళ్లిపోయాడు.

దశరథరామయ్య మా దూరపు చుట్టం. ఒకరు

బస్టాండుకి దగ్గర్లోనే ఉన్నారు. వాళ్లింట్లోనే సంచీ పెట్టుకుని కాస్త సేదదీరి వెళ్లొచ్చనుకుంటే ఇంటికి తాళం వేసి ఉంది.

నాకు ఎక్కళ్లేని నీరసం ముంచుకొచ్చినా, పనికోసం వచ్చినవాడిని కనుక ముందు పెన్షన్ పని చూసుకుని తర్వాత శ్యామల విషయం చూడవచ్చని ఆ ఆఫీసుకి వెళ్లాను.

నాకంటే స్వంత పని కనుక, పదింటికల్లా ఆఫీసుకి వచ్చేశాను. కానీ రొటీన్‌గా ఉద్యోగం చేసేవాళ్లకి తొందరేముంది? పదకొండు దాటితేనేగానీ ఆఫీసులో సందడి మొదలవలేదు. ఎక్కడికి వెళ్లాలో, ఎవరిని కలవాలో తెలియక నా పెన్షన్ కాగితాలు పట్టుకుని ఆ సీటుకీ, ఈ సీటుకీ తెగ తిరిగాను.

తీరా ఒకచోట శ్రీధరం కనిపించేసరికి ఉక్కిరిబిక్కిరయిపోయాను ఆనందంతో. అదీ ... నేను గుర్తుపట్టలేదు. శ్రీధరమే గుర్తుపట్టి నానా హంగామా చేశాడు.

"మాస్టారూ! నేనండీ, శ్రీధరాన్ని. మీవల్లనే ఇంతవాడినయ్యాను. ఎక్కడ దిగారు? ఏం పనిమీద వచ్చారు? ఎవరింటికో వెళ్లడమేమిటి? మా ఇంటికి మీరు రావాల్సిందే! అరెరె ... మీరు భోజనం చెయ్యనేలేదు కదూ! రండి, మా ఇల్లు ఇక్కడికి దగ్గరే! కార్లో ఎంతసేపు .... లంచ్ చేసి వచ్చేద్దాం!"

నిజంగా నా జీవితం సార్థకమయిందనిపించింది.

శ్రీధర్ - నేను రామాపురంలో ఉండగా నా స్టూడెంటు. చాలా తెలివైనవాడు. తండ్రి చిన్నప్పుడే పోయాడు. కానీ సడెన్‌గా తల్లి కూడా పోవడంతో చదువు మానేసే పరిస్థితి వచ్చింది. అయినవాళ్లెవరూ అతన్ని ఆదుకోడానికి రాలేదు. అటువంటి స్థితిలో శ్రీధర్ కూడా నా బిడ్డే అనుకున్నాను.

నా శ్రీమతి మాలక్ష్మి కూడా అన్నపూర్ణలా ఆదరించింది. నాలుగేళ్లపాటు అతని తిండి, బట్ట, చదువు ఖర్చు భరించాను.

అతని అదృష్టమే అనుకోవాలి.

నాకు ఆ ఊరునుంచి ట్రాన్స్ఫరయ్యే నెలముందు శ్రీధర్ పెద్ద మేనమామ వచ్చాడు. తనకసలు చెల్లెలు పోయినట్టు ఇటీవలే తెలిసిందనీ, కుర్రాడిని తీసుకెళ్లి చదివించుకుంటాననీ చెప్పాడు. నాకూ ఎంతో ఆనందం అనిపించింది.

టెన్త్ పరీక్షలయిపోయాయి. శ్రీధర్ బాగానే రాశాడు. నా పిల్లలతోబాటే అతనూ ఉంటున్నా, పై చదువులు చదివించగలనో లేదో?

భగవంతుడు పంపినట్టు అతని మేనమామ రావడం నిజంగా శ్రీధర్ అదృష్టమే!

వెళ్లేముందు శ్రీధర్ వంగి కాళ్లకు దణ్ణం పెట్టాడు. మౌనంగా ఆశీర్వదించాను. వాడు వెళ్లిపోతుంటే ఏదో మమకారం నన్ను లాగింది. కానీ ... వాడే పరాయిచోటుకి వెళ్లడం లేదుగా, తండ్రి తర్వాత తండ్రి అంతటివాడు మేనమామ.

చుట్టుపక్కల వాళ్లు ఆ తర్వాత అన్నారు - మేనమామకి ముగ్గురాడపిల్లలట. చవగ్గా మేనల్లుడిని కొట్టేయ్యొచ్చని పట్టుకుపోయాడు అని.

పోనీ ఏదైతేనేం ....

ప్రతి మనిషికీ ఏదో కాస్తో, కూస్తో స్వార్థం ఉండటంలో తప్పు లేదు. అది ఇతరుల భవిష్యత్తు మింగేయకుండా ఉండాలి, అంతే! విలువలను దగ్ధం చేయకుండా ఉంటే చాలు!

మేనమామతో వెళ్లిపోయిన ఒకటి రెండేళ్లదాకా శ్రీధర్ ఉత్తరాలు నన్ను ఆప్యాయంగా పలకరిస్తూండేవి. ఆ తర్వాత మరి ఇప్పుడే చూడటం.

నాచేత్తో పెంచిన మొక్క ఫలించి పుష్పించిందంటే ....?

ఈలోగా నా పెన్షన్‌కి సంబంధించి అన్ని వివరాలు చకచకా కనుక్కున్నాడు శ్రీధర్.

"మాస్టారూ! మీ పెన్షన్, వగైరా వగైరాలన్నీ నెల తిరిగేసరికల్లా శాంక్షన్ అయిపోతాయి. కానీ మీరు మరీ దగ్గరివారు కనుక చెప్తున్నాను, ఏమీ అనుకోకండి! మీ కాలం కాదు కదా ఇది! ఆ సెక్షన్ హెడ్ కాస్త గడ్డి తినే రకం. స్వపరభేదం లేదు. కనీసం ఇరవై వేలన్నా తీసుకుంటాడు. మీరు నాకు బాగా కావలసిన వారు కనుక పదివేలకి బేరమాడాను. సమయానికి నా దగ్గరా లేవు. మీరు రెండు మూడు రోజుల్లో డబ్బు ...."

"అలాగేనయ్యా! తప్పకుండా! శ్రీధర్! నువ్వింతటి వాడవయినందుకు నాకెంతో సంతోషంగా ఉంది. పైగా నన్ను గుర్తుపట్టి ...."

"ఎంతమాట మాస్టారూ! మీది అన్నం పెట్టిన చెయ్యి. జీవితంలో మర్చిపోగలనా?" ఫోన్ రింగయింది. "అన్నట్టు ... ఇప్పుడే మా బాస్ చెప్పారు - అర్జంటుగా టూర్ తగిలింది. పదండి, మనం త్వరగా ఇంటికెళ్లి .... ఏమనుకోకండి, మాస్టారూ .... మీరే చెప్పేవారుగా డ్యూటీ ఫస్ట్ అని .... ఆ సిద్ధాంతంమీదే నడుస్తున్నాను!"

"వద్దులే, బాబూ! మరోసారి వస్తాలే! ఇంతకీ పెళ్లీ, పేరంటం ..." నా శిష్యుడి సిన్సియారిటీకి గర్వం కలిగింది.

సిగ్గుపడ్డాడు.

"మామయ్య కూతుర్నే చేసుకున్నాను, మాస్టారూ! ఇల్లు కూడా కట్టుకున్నాను. మీరీసారి వచ్చినప్పుడు చూద్దురుగాని. మీకు శుభలేఖలు కూడా


సంక్రాంతి శుభాకాంక్షలతో





JC. HGF Dr.K.Nanda Kumar, MDS
Zone Counciler , Region-c; Zone-XII

మిత్రులకు శ్రేయోభిలాషులకు
"జూనియర్ చాంబర్" మిత్రులకు

నిజామాబాద్ పట్టణ
ప్రజలకు ఇవే మా
సంక్రాంతి
శుభాకాంక్షలు

HI - TECH DENTAL CLINIC
5-5-88/1, Khaleelwadi, NIZAMABAD
Jc. HGF. DR. K. NANDA KUMAR MDS
Cosmetic Dental Surgeon
PH: 24453 : 28973
డా॥ కె. నందకుమార్
ఎం.డి.యస్
కాస్మెటిక్ దంత వైద్యులు

పంపాను!"

"పోనీలేవయ్యా! పోస్టులో మిస్సయి ఉంటాయి. గృహలక్ష్మిని, శ్రీలక్ష్మిని కూడా సంపాదించు కున్నావు, అదే ఆనందం!"

"మాస్టారూ! మరి మీ భోజనం ..."

నిజానికి చాలా ఆకలిగా ఉంది. కానీ ఏదో మొహమాటం అడ్డొచ్చింది. "ఫర్వాలేదులే! రాత్రి కాస్తం మందం చేసింది. ఆకలేం లేదు, వస్తాను! రెండు మూడు రోజుల్లో కలుస్తాను!"

అక్కడ ఆఫీసు కాంటీను ఉంది. కానీ అక్కడ ఏ టిఫినన్నా తిన్నా శ్రీధర్ చూస్తే బాగుండదు. తెలిసిన బంధువు దశరథరామయ్య ఊళ్లో ఉన్నట్టు లేదు. మళ్లీ కాళ్లీడ్చుకుంటూ అక్కడకి వెళ్లే బదులు బస్టాండులోనే రెండు అరటిపళ్లు తినేసి, తిరిగి ఇంటికి చేరుకుంటే మంచిది. శ్రీనుతో డబ్బు గురించి మాట్లాడి నాలుగు రోజుల్లో వచ్చి శ్రీధరంతో పని చేయించుకుంటే గ్రాట్యుటీ, పెన్షన్ అన్నీ వచ్చేస్తే ఫరవాలేదు. మళ్లీ వచ్చినప్పుడే శ్యామల విషయం కనుక్కోవచ్చు. ఇంక ఎండలో పెళ్లి సంబంధం అడ్రసుకోసం ఏం వెతగ్గలను?

అందుకే ఆటో ఎక్కేశాను.

ఆ హడావుడిలో జేబులో పర్సు పారేసుకుని ఉంటాను. ఈ కుర్రాడిది ఎంత మంచి హృదయం?

పర్సులో రెండు వందలున్నాయి. మనిషిని మనిషి మోసంతో, స్వార్థంతో దోచేసే ఈకాలంలో ఇంకా సహృదయులున్నారంటే ....?

"మాస్టారూ! నేను, మాస్టారూ! శేఖర్‌ని .... పాలకొల్లులో ..."

నా మనసు పాలకొల్లు పరుగెత్తింది.

అవును, అపుడు క్లాసులో మహా అల్లరి వెధవ ఒకడుండేవాడు. చంద్రశేఖర్ అని ... తండ్రి ఏదో విలేజ్ డెవలెప్‌మెంట్ ఆఫీసరు. శేఖర్‌కి తల్లి లేదు. మహా మొండిగా ఉండేవాడు. ఓసారి క్లాసుని పదేపదే డిస్టర్బ్ చేస్తుంటే బెంచిమీద నించోబెట్టాను రోజంతా. ఆ సాయంత్రం ఓ బంట్రోతు వచ్చి నన్ను ఆఫీసరుగారింటికి తీసుకెళ్లాడు.

నన్ను చూస్తేనే ఒకాయన లేచి నుంచుని చేతులు జోడించాడు.

"మాస్టారూ! నేనే మీ ఇంటికి రావలసింది. కానీ, ఇదిగో మళ్లీ కాంప్ తగిలింది. సారీ, మిమ్మల్ని రప్పించినందుకు. ఇవాళ స్కూలు పిల్లలు చెప్పారు మీరు మా శేఖర్‌కి ఇచ్చిన పనిష్‌మెంట్ గురించి."

నాకు ఎందుకో భయం కలిగింది ఒక్క నిముషం. ఆ కొడుకుని దండించానని కొంపదీసి ఈయన నన్ను దండిస్తాడా ఏమిటి?

"మాస్టారూ!" అంటూ వెంకటేశ్వరరావుగారు

## సంక్రాంతి రథము

**మో**టకాలువ దరి పూచి తోటలోని
బంతిపూవులు, పచ్చచేమంతిపూలు
పరిమళించెడు చక్కని బాట వెంట
కదలివచ్చెను మకర సంక్రాంతి రథము
**రం**గవల్లికావేల్లితప్రాంగణములు
చెంగలింప సింగారముల్ రంగరించు
తెలుగు వాడలు పులకింప జిలుగు మంచు
కంచుకము తోడ వచ్చె సంక్రాంతి రథము
**బం**తిపూవులు కొప్పున సంతరించి
జానపద గీతికామృదుస్వరముతోడ
తేనెలూరు విధమ్మున తియ్యమెసగ
సాగు సంక్రాంతి రథమును స్వాగతించె
**జ**నతాజడతాబంధ
మ్మును విదళి సాగె మునుకొని నవ జీ
వనదీపిత చైతన్యా
ర్జనములు సంక్రాంతి రమ్య
రథగమనమ్ముల్
**భో**గిమంట వెచ్చందనమ్ము ప్రసరించి
కరడు గట్టిన చైత్యము కరగిపోయి
స్తబ్ధజీవితమున క్రాంతి జైత్రయాత్రరేఖ
కందళింపగవచ్చె సంక్రాంతిరథము
క్రొత్త సౌహార్ద మింటింట కుదురుకొనగ
క్రొత్త సౌమనస్యము మది కుట్మలింప
అడరు విద్వేషభావముల్ సడలిపోవ
సాగు గాత సంక్రాంతి ప్రశాంతిరథము.

**వేముగంటి నరసింహాచార్యులు**

... అదే శేఖరం తండ్రి నా చేతులు పట్టుకున్నాడు.

"ఇన్నాళ్లకి మీరు ... నాకు నచ్చినవాళ్లు దొరికారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన మాస్టార్లు నా పరపతి అవసరమనో, నాకు భయపడో మావాడిని ఎక్కువ ముద్దుచేసేవారు. వాడికా తల్లి లేదు. నాకు కాంప్‌లు ఎక్కువ. వాడిని పట్టించుకునే టైమే దొరకడంలేదు. దయచేసి మీరు కాస్త వీలు చేసుకుని వాడికి ప్రైవేటు చెప్పి, చదువుమీద శ్రద్ధ కలిగించండి. మీరు ఎంత దండించినా నేనేం అనుకోను. వాడు బాగుపడితే చాలు!"

తల్లి లేని పిల్లాడనగానే నాకు జాలి వేసింది. వెంకటేశ్వరరావుగారితో చెప్పాను - "శేఖర్‌కి ప్రైవేటు అవసరం లేదు. స్కూలుకి వచ్చేలా చూడండి, మిగిలింది నేను చూసుకుంటాను."

శేఖర్‌తో పడరాని పాట్లు పడ్డాను. నన్నెంతో అల్లరి పెట్టేవాడు. లేత చేతులు కందేలా కొట్టాను. ఎండలో నిలబెట్టాను. అందరి ఎదుటా అవమానించాను. అనరాని మాటలు అన్నాను.

"చదువు అనేది ఒక వరం! చదువు లేక ఎంతమంది బికారులుగా తయారవుతున్నారో, చదువుకునే అదృష్టం, స్తోమత ఉండీ నువ్వు అవకాశాన్ని దూరం చేసుకుంటున్నావంటే నీ భవిష్యత్తు చీకటే అవుతుంది. కన్న తండ్రి ఎల్లకాలం ఉండరు. జీవితంలో నీ అంతట నువ్వు నీ కాళ్లమీద నిలబడాలంటే చదువు ఎంతో అవసరం. ఈరోజు నీతో జులాయిగా తిరిగేవారెవ్వరూ రేపు నువ్వు అడుక్కుంటున్నప్పుడు నిన్నాదుకోరు. నీ తండ్రి పరపతితో ఏదో వ్యాపారం పెట్టుకుని బతకాలన్నా, అందుకూ లోకజ్ఞానం, లెక్కలూ కావాలి. లేకపోతే నీకిందివాళ్లు నిన్ను తేలిగ్గా మోసం చేస్తారు. జ్ఞానం ప్రసాదించే గురువు, శరీరాన్నిచ్చిన తండ్రీ నీ మేలు కోరేవాళ్లు అని మాత్రం మరిచిపోకు!"

మర్నాడు వెంకటేశ్వరరావుగారు హడావుడిగా వచ్చి శేఖర్ టి.సి.కి అప్లయ్ చేశారు. నేను నిర్ఘాంతపోయాను.

"నాకు ట్రాన్స్‌ఫరయింది మాస్టారూ! మళ్లీ రావడం కష్టం. మీ మేలు మరిచిపోలేను. మా శేఖర్ వల్ల మీరు ఇబ్బంది పడితే నన్ను క్షమించండి!"

"అంత మాట వద్దు! ఏదో చిన్నతనం ... శేఖర్ తప్పకుండా బాగుపడతాడు!"

ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే చూడటం శేఖరాన్ని. ఎంత మారిపోయాడు ...? వయసు తెచ్చిన అందం, నమ్రత, గాంభీర్యం ... అప్రయత్నంగా చెయ్యెత్తాను ఆశీర్వదిస్తున్నట్లు.

వంగి నమస్కరించాడు.

నా మనసు ఆనంద తరంగమయింది.

"మా ఇల్లు ఇక్కడికి దగ్గరే! రండి, మాస్టారూ! మీ పని అయ్యాక వెళ్లురుగాని. నామీద మీకామాత్రం అధికారం ఉంది. అభోజనంగా ఈ మిట్టమధ్యాహ్నం మిమ్మల్ని బస్సెక్కనివ్వను!"

నేనెంత చెప్పినా వినకుండా ఆటో పిలిచి ఎక్కించాడు. నేను ఆ రెండు రోజులూ నా జీవితంలో మరిచిపోలేనివి ఈ నా జీవితంలో.

నా కన్నకొడుకూ, కూతుళ్లూ కూడా అంత ఆప్యాయంగా చూడలేదు. వాళ్ల దృష్టిలో నేనొక చేతకానివాడిని, బతకలేక బడిపంతుల్ని. వారి దృష్టిలో నా విలువ అంతే!

"మీరు ప్రసాదించిన జ్ఞానభిక్ష నన్నింతవాడిని చేసింది, మాస్టారూ! మీ అంత మంచి టీచర్ ఆ ఊరు వదిలాక నాకు దొరకలేదు. నా శ్రేయస్సు

కోరి మీరన్ని మాటలన్నారని ఆ ఊరు వదిలాకే నాకర్థమైంది. చిత్రంగా చదువంటే నాకు పట్టుదల పెరిగింది. కానీ మీ అంత బాగా చెప్పే మాస్టారు లేరు. అయినా ఒక దీక్షతో చదివాను. అనుకున్నవి సాధించాను. అంతా మీ ఆశీస్సు. నాన్నగారు మిమ్మల్ని తలవని రోజు లేదు!"

శేఖరం భార్య చాలా సౌమ్యురాలు. పిల్లలిద్దరూ ముద్దబంతుల్లా ఉన్నారు. నన్ను వాళ్లింట్లో మనిషిగా చూసుకున్నారు వాళ్లు. ఏమాత్రం భేషజం లేదు.

అన్నీ తృప్తిగా, నాకు కావలసిన రీతిలో జరిగిపోతున్నాయి అతి సహజంగా.

నా కొడుకునుండి కోడలినుండి నేనెలాంటి ప్రేమానురాగాలు కోరుకుంటున్నానో తృప్తిగా అన్నీ పొందాను ఆ రెండ్రోజులూ.

శేఖర్ ఆ రెండ్రోజులూ ఖాళీగా లేడు. నా పనులమీదే తిరిగాడు. పెన్షన్ విషయంలో శ్రీధరం సాయం చేస్తాడన్నాను. అంత సమర్ధమంతంగా, అంత తక్కువ సమయంలో చకచకా నా రెండు పనులూ పూర్తి చేసిన శేఖర్‌ని చూసి నా కళ్లు చెమర్చాయి.

"పెన్షన్ పని పైసా ఖర్చు లేకుండా ఎలా చేయించావు? అంటే .... శ్రీధర్ కూడా గురువు ఋణం తీర్చుకున్నాడన్నమాట!"

శేఖర్ నవ్వు నాలో జిజ్ఞాస రేపింది.

"మాస్టారూ! మీరది తెలుసుకోకుండా ఉంటేనే బాగుంటుంది. లేకపోతే విలువలు మారిపోతాయి."

"అంటే ....?" ఎంతో బలవంతపెడితేగానీ శేఖర్ బయటపడలేదు.

"మాస్టరూ! మీరెంతో అమాయకులు. అసలు ... మీ పని శ్రీధరం సీటుదే! కానీ ..."

"అంటే శ్రీధరం లంచంకోసమే నా పని ఆపాడా? నా దగ్గర కూడా ...?" నా గొంతులో మాట అక్కడే ఉండిపోయింది.

"ఆ విషయంలో తన, పర భేదం లేదతనికి. అందుకే సెంటర్‌లో అంత పెద్ద ఇల్లు కట్టగలిగాడు. పైగా అతను కేవలం మిమ్మల్ని తప్పించుకునేందుకే కాంప్‌కెళ్లాలి అన్నాడు. కానీ అతని పై ఆఫీసరు నాకు క్లోజ్ ఫ్రెండ్. అందుకే క్షణంలో అప్పటికప్పుడు పైసా ఖర్చు లేకుండా శ్రీధర్‌చేత చేయించాడు."

శ్యామల పెళ్లి సంబంధం విషయంలో కూడా స్వంత అన్నకంటే ఎంతో శ్రద్ధ తీసుకున్నాడు శేఖర్.

పెళ్లివాళ్లు వచ్చే ఆదివారం శేఖర్‌తో కలిసి మా ఊరు వచ్చేలా ఏర్పాటు చేశాడు.

"మీరేం కంగారు పడకండి, మాస్టారూ! పెళ్లికొడుకు మంచివాడు. అతని తండ్రికీ, మా ఆవిడకీ ఎక్కడో బీరకాయ పీచు బాంధవ్యం ఉంది. కాబట్టి, అదే ... శ్యామల పెళ్లి విషయంలో నిశ్చింతంగా ఉండండి!"

భార్యా బిడ్డలతో వచ్చి నన్ను దగ్గరుండి జాగ్రత్తగా బస్సెక్కించాడు.

నిజానికి ఆ రాత్రి ప్రశాంతంగా నిద్రపట్టాలి నాకు. కానీ పట్టలేదు. చిన్నప్పుడు గురువుగా వాళ్లిద్దరూ బాగుపడాలనే కోరుకున్నవాడిని నేను. శ్రీధర్ గురించి ఆలోచన దగ్గర నిద్ర ఆగిపోయేది. నాలుగేళ్లు నా దగ్గర నా దయాధర్మంతో చదువుకున్న శ్రీధర్ - ఈ ముదివయసులో నా పరిస్థితి తెలిసీ ఆశించాడంటే మానవత్వానికి అతనిచ్చే విలువ ఏమిటో నాకందడం లేదు.

మొండివాడు, ఎందుకూ పనికిరాడనుకున్న శేఖర్ నడివీధిన పడకుండా నలుగురిలో సగర్వంగా చెప్పుకునే స్థాయిలో బతుకున్నాడు. శ్రీధర్‌కంటే అతని అంతస్తు తక్కువే కావచ్చు. మానవతా విలువల విషయంలో ధనానికి విలువనిచ్చే శ్రీధర్‌కంటే, శేఖర్‌కి ఫస్టుమార్కు వేయక తప్పదు నాకు.

ఎన్ని రోజులో గడిచిపోతున్నాయి .... అయినా ...అరవయ్యో పడిలో నాకీ మీమాంస ఏమిటో?

దుష్టుడైనా, శిష్టుడైనా గురువుకు శిష్యునిపట్ల వాత్సల్యం తప్ప ఏ పక్షపాతమూ ఉండదు.

గురువు బ్రహ్మగా శిష్యుల భవిష్యత్తును రాస్తాడు.

విష్ణువులాగా వారి బాగోగులను పోషిస్తాడు.

ఈశ్వరుడిలా వారిలోని దౌర్బల్యాలను హరించి సత్పథాన్ని సూచిస్తాడు.

అందుకే సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపం గురువు. ఈ ప్రపంచంలో అన్ని బంధాలకంటే రక్తబంధం కంటే కూడా గురుశిష్య బంధం ఎంతో అపురూపం. విలువైనది. సందేహమే లేదు.

అయితే ఒక మనిషికి సాటి మనిషి ఇచ్చే విలువ అతని అంతస్తునుబట్టి ఉంటుందా?

అవసరాన్ని అనుసరించా?

ఔన్నత్యంపై ఆధారపడి ఉంటుందా? నిస్సందేహంగా మానవత్వానికి ఉన్న విలువ చెక్కుచెదరనిది. కానీ ...

ఆ 'కానీ'లోనే ఉంది అంతా! అదేమిటో నాకు అంతుపట్టడంలేదు. ఎక్కడో ఏదో లోపం ఉంది. ఆ లోపంలోంచి అసంతృప్తి పుడుతోంది. ఆ లోపం బ్రహ్మ రాతదా, విష్ణువు పోషణదా, లేక ....?

కానీ శేఖర్‌లాంటి వాళ్లు ఉన్నంతకాలం నాలాంటి వారి మనుగడకి ఢోకా లేదు!


## అందరికీ విద్య

### ప్రగతిపథంలో ప్రాథమిక విద్యా పథకం

### నిజామాబాద్ జిల్లా

**డిపెప్ ప్రధాన లక్ష్యాలు**

- ☆ పాఠశాలలులేని నివాసప్రాంతాలలో నూతన పాఠశాల సదుపాయం కల్పించడం.
- ☆ బడిఈడుగల బాలబాలికలందరినీ 100 శాతం పాఠశాలలో నమోదు చేయించడం.
- ☆ బడిలో చేరినవారు బడిమానకుండా చూడడం
- ☆ గుణాత్మక విద్యను అందించడం

**నిజామాబాద్ జిల్లాలో డిపిఇపి ద్వారా:**

- ☆ 290 నివాస ప్రాంతాలలో నూతన పాఠశాలల నిర్మాణం.
- ☆ 61 నివాస ప్రాంతాలలో ప్రత్యామ్నాయ పాఠశాలల ఏర్పాటు.
- ☆ 1458 అదనపు తరగతి గదుల నిర్మాణం.
- ☆ 36 మండలాలలో మండల రిసోర్స్‌సెంటర్‌ల నిర్మాణం.
- ☆ 60 బ్రిడ్జికోర్సు సెంటర్‌ల ఏర్పాటు.
- ☆ 290 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుట.
- ☆ ప్రతిపాఠశాల కమిటీకి రూ. 2000/- ల నిధులను మంజూరి చేయుట.
- ☆ ప్రతి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునికి బోధనాభ్యాసన సామగ్రి కొనుగోలు నిమిత్తం రూ. 500/- ల మంజూరి చేయుట.
- ☆ 4080 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్త్యంతర శిక్షణలు పూర్తి చేయుట.
- ☆ 400 మంది బాలికల విద్యాప్రమోటర్‌లను నియమించుట.
- ☆ దశలవారీగా 200 పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల స్థాపన.
- ☆ 100 శాతం అక్షరాస్యత సాధనకై యూనిసెఫ్ ద్వారా నిజామాబాద్, నందిపేట్ మండలాలను దత్తత తీసుకొనుట.

శ్రీ రాజేంద్ర మోహన్ గోనెల ఐ.ఎ.ఎస్., జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్
జిల్లా ప్రాథమిక విద్యా పథకం, నిజామాబాద్.